ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 14.09.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ సంస్థాన విమోచన ఘట్టానికి సంబంధించిన డిజిటల్ గ్యాలరీ , 3డీ వర్చువల్ మ్యూజియంను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఈరోజు ప్రారంభిస్తారు.

2. ఈరోజు హిందీ దివస్ జరుపుకుంటున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

3. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి సందర్భంగా ఈరోజు ఆయన సేవలను స్మరించుకుంటున్నారు.

4. రాష్ట్రవ్యాప్తంగా నిన్న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 11 లక్షలకు పైగా కేసులు పరిష్కారమయ్యాయి.

కిషన్ రెడ్డి

హైదరాబాద్ సంస్థాన విమోచనకు సంబంధించి పునర్ అభివృద్ధి చేసిన డిజిటల్ గ్యాలరీ , 3డీ వర్చువల్ మ్యూజియంను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఈ సాయంత్రం సికింద్రాబాద్ లో ప్రారంభిస్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లోని విమోచన దినోత్సవ ఫొటో ఎగ్జిబిషన్ లో హైదరాబాద్ చరిత్రపై సమగ్ర వర్చువల్ ఎగ్జిబిషన్ ను వీరి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేస్తోంది. సాలార్ జంగ్ మ్యూజియం , కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ దీనిని అభివృద్ధి చేసింది. ఈ గ్యాలరీలో హైదరాబాద్ చరిత్ర, నిజాం పరిపాలన, ఆనాటి సాంఘిక ఆర్థిక పరిస్థితులు , జాతీయ భావజాల వ్యాప్తి , హైదరాబాద్ సంక్షోభం , ఆపరేషన్ పోలో , భారత యూనియన్ లోకి హైదరాబాద్ సంస్థానాన్ని తీసుకురావడానికి సంబంధించిన ఘట్టాలను ఇందులో సమగ్రంగా పొందుపరిచారు. ఈ గ్యాలరీలో హైదరాబాద్ విమోచన పోరాటంలోని కీలక ఘట్టాలు , అరుదైన ఫొటోలు , పురాతన పత్రాలు, స్వాతంత్ర్య సమర యోధుల చిత్రాలను పొందుపరుస్తున్నారు.

Press note

**REV.DAY SHAH - HINDI DIWAS**

ఈరోజు హిందీ దివస్ సందర్భంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు . దేశ భాషలు, మాండలికాలకు హిందీ భాష వారధిగా నిలుస్తుందని, జాతీయ ఐక్యతను ప్రోత్సహిస్తుందని, శాస్త్ర సాంకేతికత, పరిశోధనలకు ఆధారంగా హింది అభివృద్ధి చెందుతుందని అమిత్ షా తన సందేశంలో పేర్కొన్నారు. 2014 నుండి అధికారిక కార్యక్రమాలు, పనులలో హిందీ భాష వాడకాన్ని నిరంతరం ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

NSD

**బూర్గుల వర్ధంతి:**

బహుభాషావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు , రచయిత, న్యాయవాది, హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి ఈరోజు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బూర్గుల

రామకృష్ణరావు సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. 1899లో జన్మించిన బూర్గుల రామకృష్ణారావు, 1952లో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికై ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన సామాజిక , రాజకీయ ఉద్యమాల్లో బూర్గుల పాల్గొన్నారు. -గ్రంథాలయోద్యమంలో, ఆంధ్రజన సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. వయోజన విద్య, స్త్రీ విద్యావ్యాప్తి కోసం కృషి చేశారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బహుభాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. బూర్గుల వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి బూర్గుల రామకృష్ణారావు చట్టబద్ధత కల్పించి భూ సంస్కరణలకు నాంది పలికారన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బిజెపి తెలంగాణా అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు ఈ ఉదయం హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణరావు విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. -డెస్క్

రఘునందన్ రావు

వికసిత భారతదేశమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన సాగిస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో వర్తక వాణిజ్య వ్యాపారాస్తులతో జీఎస్టీ తగ్గింపుపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. దేశాన్ని విశ్వగురువుగా చేయాలన్నదే ప్రధానమంత్రి లక్ష్యమని అన్నారు. పేద ప్రజలకు లబ్ధి చేకూరేలా కొత్త జీఎస్టిని తేవడంతో, పేద - మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఆరోగ్య బీమా రంగంలో జీఎస్టీని ఎత్తివేయడం గొప్ప విషయం అన్నారు.

సిద్దిపేట జిల్లా పీటీసీ..

సంతోష్ కుమార్,

జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి కుటుంబాలు బీమారంగానికి మరింత దగ్గరయ్యాయని ప్రొఫెసర్ అశోక్ గౌడ్ అన్నారు. ఆకాశవాణితో మాట్లాడుతూ ఆయన..

సౌండ్ బైట్

పెద్దపల్లి పీటీసీ

**లోక్ అదాలత్ కేసులు:**

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిన్న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 11 లక్షలకు పైగా కేసులు పరిష్కారమయ్యాయి. బాధితులకు 595 కోట్ల రూపాయలు పరిహారంగా అందజేసినట్టు తెలంగాణా స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరి ఈ విషయం తెలిపారు. హైకోర్టు ప్రాంగణంలో , హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్ పర్సన్ జస్టిస్ మౌసమి భట్టాచార్య పర్యవేక్షణలో లోక్ అదాలత్ జరిగింది.

రాజన్నసిరిసిల్ల జిల్లా లో నిన్న నిర్వహించిన లోక్ అదాలత్ లో 18వేలా208 కేసులను పరిష్కరించినట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులకు వివిధ కేసులకు సంబంధించి 3 కోట్ల రూపాయల విలువైన పరిహారాలను ఇప్పించినట్లు తెలిపారు. వేములవాడ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ లో 79 కేసులు పరిష్కరించామని , 30 లక్షల రూపాయల విలువైన పరిహారం కక్షిదారులకు ఇప్పించినట్లు , వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లాలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 3వేలా787 కేసులు పరిష్కారమయ్యాయని సిద్దిపేటజిల్లా ప్రధాన న్యాయాధికారి సాయిరమాదేవి తెలిపారు. లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి మాట్లాడుతూ. రాజీపడడానికి వీలైన, పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్అదాలత్ సరైన వేదిక అన్నారు. ఒక్కసారి లోక్ అదాలత్ లో కేసు రాజీపడితే మళ్లీ అప్పీ లుకు వెళ్లే అవకాశం ఉండదన్నారు.

ఈ విషయాన్ని పోలీసులు , న్యాయవాదులు ఇరువర్గాల వారికి అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి కోటి లక్షా 75 వేల రూపాయల పరిహారం ఇప్పించినట్లు తెలి పారు. ఆసిఫాబాద్ జిల్లాలో నిన్న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 8వేలా811 కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా జడ్జి ఎం.వి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.మంచిర్యాల జిల్లాలో న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిన్న జిల్లాలోని అన్ని కోర్టులో లోక్ అదాలత్ ద్వారా 3 వేలా 572 కేసులు పరిస్కరించినట్లు మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి , న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ వీరయ్య తెలిపారు.

-Ptc Rajanna siricilla, Asifabad, Siddipet,

యాడ్ లోక్ అదాలత్ 3

నల్గొండ జిల్లాలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 26 వేల 692 కేసులను పరిష్కరించినట్లు నల్లగొండ జిల్లా జడ్జి ఎం నాగరాజు తెలిపారు. ప్రమాద భీమా కేసులలో 5కోట్ల 95వేల రూపాయలు ఇప్పించినట్లు తెలిపారు.

Ptc nlg

**శాస్త్రీయ నృత్యం-మంత్రి వివేక్:**

భారతీయ శాస్త్రీయ నృత్య కళలను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత నృత్య గురువులపై ఉందని రాష్ట్ర మైనింగ్ , కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల లో స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణపై 108 మంది పిల్లలు , వారి తల్లులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

సౌండ్ బైట్...మంత్రి వివేక్

-Ptc Manchiryal

గవర్నర్ పర్యటన

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రేపు నల్గొండ జిల్లాలో పర్యటిస్తారు. నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరిగే 4వ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొంటారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో గవర్నర్ కార్యక్రమం నేపథ్యంలో రేపు జిల్లా కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని కలెక్టర్ సూచించారు.

Ptc nlg

జనగామ - స్వస్థ్ నారీ

జనగామ జిల్లాలో మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించడం కోసం స్వస్థ్ నారీ , సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు , పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పీటీసీ జనగామ

**ఏక్ పేడ్ మాకే నామ్:**

ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని పాఠశాలలలో రేపు ప్రతి విద్యార్థి తన తల్లి పేరు మీద ఒక మొక్కను నాటే విధంగా "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్టు జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు.. మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా సెల్ఫీ లేదా ఫోటో తీయించుకుని "ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ పోర్టల్ అప్ లోడ్ చేయాలని సూచించారు.

–ptc asifabad

**వాతావరణం:**

రాష్ట్రంలో ఈ రోజు ఐదు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. రాజన్న సిరిసిల్ల , కరీంనగర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , కామారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల భారీవర్షాలు కురుస్తాయని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

DESK